# నిజాంపేట అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో చిన్నారి వియాన్ పుట్టినరోజు వేడుక మహా అన్నదాన కార్యక్రమం

● అన్నదాన ప్రసాద ధాత: దాసరి వినయ్‌కుమార్ - వింధ్య దంపతులు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 13:** పుట్టినరోజు వేడుక అంటే కేకులు, బహుమతులు, హడావుడి. కానీ కొందరు తల్లిదండ్రులు తమ ఆనందాన్ని దైవస్పర్శతో మేళవించి.. సమాజానికి ఓ గొప్ప సందేశాన్ని ఇస్తారు. అలాంటి ఓ అరుదైన, ఆదర్శప్రాయమైన జన్మదిన వేడుకకు నిజాంపేటలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయం ఈ శనివారం వేదికైంది.పవిత్రమైన శనివారం రోజున ఆలయ ఆవరణ భక్తజనంతో కిటకిటలాడింది. మంగళవాయిద్యాల నాదం, వేదమంత్రాల ఘోష, హారతుల వెలుగుల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ దైవిక వాతావరణం మొత్తం ఆలయ ప్రాంగణాన్ని భక్తిరసంతో నింపింది.ఈ పవిత్ర సందరాన్నే పురస్కరించుకుని చిరంజీవి వియాన్ జన్మదినాన్ని పుణ్యకార్యంగా మలచాలనే సంకల్పంతో దాసరి వినయ్‌కుమార్ – దాసరి వింధ్య దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ ముద్దుల బిడ్డ పుట్టినరోజు ఆనందాన్ని హనుమత్ భక్తులతో పంచుకోవాలన్న తపనతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.అన్నదానం ప్రారంభమైన వెంటనే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి నామస్మరణతో పాటు భోజనం స్వీకరిస్తూ.. దాతల గొప్ప మనసును భక్తులు కొనియాడారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తోపనపల్లి సర్పంచ్ అభ్యర్థి

- చాగంటి మమత - తిరుమల్‌ని అధిక మెజారిటీతో గెలిపించండి

- నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తోపనపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కొరకు నెక్కొండ మండలంలోనీ తోపనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చాగంటి మమత–తిరుమల్ కి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, ప్రచారాన్ని నిర్వహించిన నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి ఆయనతోపాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పీసీసీ సభ్యులు పెండం రామానంద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ చల్లా పాపిరెడ్డి కొనిజేటి బిక్షపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి గ్రామ ప్రజల పాల్గొన్నారు.

# పార్థివదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్, చల్లా శ్రీపాల్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన బొమ్మేరబోయిన కిరణ్ అనిల్ తల్లి పార్ధివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్, వారి వెంట పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయిక ృష?,కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బొమ్మేర బోయిన రమేష్ ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి 8వ, వార్డ్ సభ్యులు చల్లా విషు? వర్ధన్ రెడ్డి రావుల నర్సింహా రెడ్డి కదురు సాంబయ్య జగన్ కక్కెర్ల శ్రీనివాస్ పెద్దకాసు మల్లయ్య చల్లా చందు రెడ్డి నేతుల సారంగం బండి చిన్ని కక్కెర్ల నాగయ్య దుర్గాల అశోక్ బాల్నే ప్రశాంత్ తదితరులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఫోటోగ్రాఫర్ కూర్ణ నగేష్ దశదిన కార్యక్రమానికి చిలువేరు సమ్మిగౌడ్ హాజరు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 13:** కేసముద్రం తమ కెమెరా కంటితో వేలాది అపురూప జ్ఞాపకాలను ఆవిష్కరించిన కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ మరియు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కూర్ణ నగేష్ దశదిన కార్యక్రమం శనివారం హృదయవిదారక వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి గోపా డివిజన్ అధ్యక్షులు, ప్రముఖ నాయకులు చిలువేరు సమ్మిగౌడ్ ప్రత్యేకంగా హాజరై, దివంగత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నగేష్ గారి చిత్రపటానికి ఆయన భక్తిపూర్వకంగా పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూ, కూర్ణ నగేష్ కేసముద్రం మండలంలో ఒక కళాత్మక శక్తి అని, ఆయన సేవలు, సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. వారి దివ్యమైన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఈ తీరని విషాదం నుండి వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని, వారికి ధైర్యాన్ని అందించాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నగేష్ మరణం మండలంలో ఓ శకానికి తెరపడిందని ఆయన పేర్కొన్నారు.

# జనం జనం ప్రభంజనం నెక్కొండ మండల గ్రామాలలో కాంగ్రెస్‌దే హవా

● నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బంజరపల్లి, గొల్లపల్లి అభ్యర్థి దాసరి స్వామి ని అధిక మెజారిటీతో గెలిపించండి. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిసర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కొరకు నెక్కొండ మండలంలోనీ గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దాసరి స్వామి కి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించిన నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి గారు ఆయనతోపాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పీసీసీ సభ్యులు పెండం రామానంద్ నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ చల్ల పాపిరెడ్డి ఈరోజు కొనిజేటి బిక్షపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# ఓటమ్మ నీకు దండం...

● మండల వ్యాప్తంగా ఓటుకు వెయ్యి నుంచి 5000 ధర

● తాగుదాం ఊగుదాం ● ఓటు అమ్ముకుంటున్న ప్రజలు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 13:** రామన్నపేట మండల వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 24 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిదానపల్లి సూరారం గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినాయి ఇక్కడ ప్రతిపక్ష పార్టీలు ఏకగ్రీవానికి ఒప్పుకోవడం చాలా శుభ పరిణామం మిగతా 22 గ్రామాల్లో ఒక్కొక్క ఓటుకు అభ్యర్థులు వెయ్యి రూపాయల నుంచి 5000 రూపాయలు ఓటర్ దేవుళ్ళకు ఇవ్వడం జరుగుతుంది చాలాచోట్ల ఎంతమంది అభ్యర్థులు ఉంటే ప్రతి ఓటర్కు అంతమందికి ఓటుకు వెయ్యి రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది సందుల్లో సడే మియా లాగా ఓసి తాగేవాడు మెన్షన్ హౌస్ టీచర్స్ పెద్ద కాస్ట్లీ మందులు అడగడం జరుగుతుంది చాలామంది అభ్యర్థులు వారికి ఉన్న పొలాలను ఆస్తులను తాకట్టు పెట్టి హడావిడి చేస్తున్నారు ఒక్కొక్కరికి చిన్న గ్రామమైతే 10 లక్షలు పెద్ద గ్రామమైతే 30 లక్షలు ఇంకా పెద్ద గ్రామం అయితే కోటి రూపాయల వరకు ఖర్చు వస్తుంది కొసమెరుపు ఏమనగా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో డాక్టర్ నకిరికంటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఓటు అమ్ముకోవద్దు అని మన ఆత్మ అభిమానాన్ని తాకట్టు పెట్టవద్దు అని గ్రామంలో పాటలు పాడుతూ ర్యాలీ తీయడం కోసమెరుపు అయినా ఓటర్లు మారుతారా

## వెల్లంకి ప్రజా వేదిక

VOTE

- ఓటు హక్కును భాధ్యతగా వినియోగించుకుందాం.... గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం
- సరియైన అభ్యర్థిని ఎన్నుకో - గ్రామాన్ని ఏలుకో
- బీరు, బిర్యానీ, మందుకు ఓటును అమ్ముకోవద్దు...
- ఓటుకు నోటును నిర్మూలిద్దాం... ప్రజాస్వామ్యాన్ని నిలబెడదాం
- ఓటును ఎక్కు పెట్టు - అవినీతి పని పట్టు

గ్రామం: వెల్లంకి, మం. రామన్నపేట, జిల్లా. యాదాద్రి భువనగిరి

# గుబాలించిన గులాబి...

నందిగామ మండలంలో బిఆర్ఎస్ క్లీన్ స్వీప్

బిఆర్ఎస్ 12 సర్పంచ్ స్థానాలు కైవసం

ఎన్నికల పోరులో.." కింగ్ మేకర్ "గా ఎమ్మెల్సీ ఎన్ నవీన్ రెడ్డి రికార్డు

రాబోయేది "నవీన" శకమే...



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 13:** నందిగామ మండలంలో గులాబీ గుబాలించింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారు. మండలంలోఈనెల 11న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల హవా కొనసాగింది.మండలంలో మామిడిపల్లి, శ్రీనివాసులు గూడ, ఈదులపల్లి, మోతుకుల గూడ, మొదల్లగూడ, వీర్లపల్లి, బండోనిగూడ, రంగాపూర్, మేక గూడ, అంతిరెడ్డి గూడలలో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం స ృష్టించింది. ఎమ్మెల్యే సొంత ఊరు, కాంగ్రెస్ కు కంచుకోట గా పేరున్న వీర్లపల్లి లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి గులాబీ జెండా ఎగరవేసి కింగ్ మేకర్ గా చరిత్ర స ృష్టించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి "నవీన" శకం సృష్టించబోతరూ..,! అనడంలో అతిశయోక్తి లేదని జనం చర్చించుకుంటున్నారు.

## పెంటయ్య తల్లి బాధాకరం: ఎండి జాంగిర్ సిపిఎం జిల్లా కార్యదర్శి యాదాద్రి



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 13:** రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య కు మాత ృ యోగం ఏర్పడింది. శనివారం ఉదయం పెంటయ్య మాత ృమూర్తి జల్లెల్ల పిచ్చమ్మ (80) వ ృద్ధాప్య అనారోగ్య కారణాలతో మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ జహంగీర్, కొమ్మాయిగూడెం గ్రామ సిపిఐ (ఎం) పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి ఆదివారం కొమ్మాయిగూడెం గ్రామంలోని పెంటయ్య నివాసంలో పిచ్చమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పమర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ పిచ్చమ్మ సిపిఐ(ఎం) పార్టీ ఉద్యమంలో కీలకంగా పనిచేశారని, కొడుకు పెంటయ్య చేసే ఉద్యమానికి ఆమె సంపూర? సహకారం అందించారని ఆయన తెలిపారు. ఆమె మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటని ఆయన అన్నారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం, సిపిఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి, నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్, కందుల హనుమంతు, భావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, కల్లూరి నగేష్, మునికుంట్ల లెనిన్, బోళ్ల వెంకన్న, గాద నరేందర్, సత్యం, రాసాల రమేష్, రాము, పులి బిక్షం, ఎర్ర కాటం, వెంకట్ రెడ్డి, అంతటి సత్తయ్య, పొట్లచెరువు నాగయ్య, ఎర్ర మహాలింగం, అంతటి నరసింహ, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.



## నోముల ఉమాదేవి నరసింహానీ అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 13:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నోముల ఉమాదేవి నరసింహ గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపినారు. కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపినారు.

## ఇది శంకరన్న ఘన విజయం..

**- కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**






**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 13:** సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుణ్యమేనని, ఈ విజయం ఆయనకే దక్కుతుందని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల అన్నారు. ఆమె స్వగ్రామైన బాపిరెడ్డి కూడా గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, వార్డు సభ్యులు, కార్యకర్తలతో శనివారం ఆమె పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీళ్ళపల్లి సంఘటన కలుసుకున్నారు. మాట్లాడుతూ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆ అభిమానం వల్లనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులకు ఆమె అభినందనలు తెలిపారు.

## మోడల్ పోలింగ్ స్టేషన్ ప్రారంభించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 13:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామం మోడల్ పోలింగ్ స్టేషను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించడం జరిగినది ఆయన వెంట ఏపీ డి డిఆర్డిఏ జి సురేష్ తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి ఆర్ఐ శోభ లక్ష్మి పంచాయత్ సెక్రటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇంద్రపాలనగరంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన రామన్నపేట పోలీస్ సిబ్బంది



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 13:** రామన్నపేట మండల వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఇంద్రపాలనగరంలో రామన్నపేట పోలీస్ సిబ్బంది ఫ్లాగ్ మార్చి నిర్వహించినారుఈ కార్యక్రమంలో రామన్నపేట సిఐ ఎన్. వెంకటేశ్వర్లు ఎస్సై డి. నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి సర్పంచ్ విజయంతో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మ స్థైర్యం పెరిగింది


**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడిపల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డి,కమ్మదానం సర్పంచ్ లతకిరణ్ గౌడ్ లకు గణసన్మానం**

**సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులకు క్రుతజ్ఞత తెలిపి సన్మానించిన సర్పంచ్‌లు**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 13:** వీర్లపల్లి గ్రామంలో సర్పంచ్ గా చిందం పాండు గెలుపుతో షాద్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థైర్యం పెరిగిందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ సందరరేగా వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, ఉప సర్పంచ్ నాగయ్య,మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,ఉపసర్పంచ్ మమిళ్ళపల్లి రాజు,కమ్మదానం సర్పంచ్ లతాకిరణ్ గౌడ్,వార్డు సభ్యులకు మరియు వీర్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,కమ్మదానం మాజీ సర్పంచ్ నర్సిములు బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ఘనంగా సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందరరేగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గెలిచిన సర్పంచ్లందరూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యలను తీరుస్తూ ప్రజల అభిమానాని పొందాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులకు క్రుతజ్ఞత తెలిపి సన్మానించారు.కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో కాంగ్రెస్ బలం స్పష్టం

**నూతన ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం - గ్రామ అభివృద్ధికి పూర్తి భరోసా**

**ఇచ్చిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 13:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు హైమా పాపయ్య, పవన్, ఐలయ్య ,మల్లయ్యలను శాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి మాట్లాడుతూ,“సీతారాంపురం గ్రామ అభివ ృద్ధికి సంబంధించిన ఏ కార్యక్రమమైనా నా వంతు సహకారం నిరంతరం ఉంటుంది. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం” అని స్పష్టమైన భరోసా ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి పనుల అమలులో కాంగ్రెస్ పార్టీ ముందుండి పనిచేస్తుందని తెలిపారు.ఈ సందరరేగా రాజకీయంగా కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన గువ్వ వెంకన్న, యాదవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈ చేరికతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల విశ్వాసం మరింత బలపడిందని స్థానికులు పేర్కొన్నారు.



## నాయకునిగా కాదు - సేవకునిగా ఉంటా...

**● ప్రజలతోనే నా పయనం ● సమస్యలు పరిష్కరించడం కోసమే నే పోటీ**

**● 8వ వార్డు సభ్యులు బుర్ర వెంకన్న**





**తొలి అక్షరం/సీరోలు, డిసెంబర్ 13 :** నాయకునిగా కాదు, సేవకునిగా ఉంటానని, ప్రజలతోనే నా పయనం, సమస్యలు పరిష్కరించడం కోసమే నే పోటీ చేస్తున్నానని మహబూబాద్ జిల్లా, సీరోల్ మండలం చిలుకోయలపాడు 8వ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బుర్ర వెంకన్న అన్నారు. డిసెంబర్ 17న జరగనున్న చిలుకోయలపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8వ వార్డు సభ్యునిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం చిలుకోయలపాడు గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా బుర్ర వెంకన్న మాట్లాడుతూ... నేను గెలిచినా, ఓడినా.. మీ మధ్యనే ఉంటాను. నాయకుడిగా కాదు, మీ సేవకునిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ ప్రజలతో ఉండే నేను గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. 8వ వార్డులో ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరిస్తానని, ఎంతోకాలంగా ఉన్నటువంటి సమస్యలు సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ రూపకల్పన, వీధిలైట్ల ఏర్పాటు తదితర అనేక సమస్యలకు గ్రామ సర్పంచ్ సహాకారంతో పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. అంతేకాకుండా అభివ ృద్ధి జరగాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రజా, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందిందని, ఆ ప్రభుత్వం ద్వారానే గ్రామపంచాయతీతో పాటు ఎనిమిదో వార్డులో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. ఎనిమిదవ వార్డు ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాభివ ృద్ధిలో భాగస్వామ్యం చేయాలని కోరారు.

## హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో మస్జిద్ ఇమామ్లకు స్వెటర్లు పంపిణీ

**గ్రామీణ ప్రాంత మస్జిదుల ఇమామ్ల సంక్షేమమే హిర ఫౌండేషన్ లక్ష్యం**

**ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్**





**తొలి అక్షరం/కొత్తపల్లి డిసెంబర్ 13:** గ్రామీణ ప్రాంతాల మస్జిద్ ఇమామ్ ల సంక్షేమమే లక్ష్యంగా హిర ఫౌండేషన్ కరీంనగర్ గత 25 సంవత్సరాలుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సేవలను అందిస్తుందని, ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. శనివారం నగరంలోని రేకుర్తి షేఖాన్ నగర్ లోని మస్జిదే షేఖాన్ లో, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని 50 గ్రామాల మస్జిదుల ఇమామ్లకు, వారి కుటుంబ సభ్యులకు సతీసమేతంగా శీతాకాలం ద ృష్ట్యా 100 స్వెటర్లను పంపిణీ చేశారు. ముఫ్తి ఘియాస్ మోహియొద్దీన్ మాట్లాడుతూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గత 25 సంవత్సరాలుగా అలుపెరగకుండా శీతాకాలం వచ్చినప్పుడల్లా గ్రామీణ ప్రాంతాల మస్జిద్ ఇమామ్లకు రగ్గులను, బ్లాంకెట్లను, సోలాపూర్ బెడ్ సీట్లను నిర్విరామంగా, పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంతే కాకుండా హిర ఫౌండేషన్ ద్వారా రంజాన్ మాసంలో పేదలకు బియ్యం వంట సామాగ్రి బక్రీద్ మాసంలో మాంసాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇదంతా దాతల సహకారంతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్విరామంగా జరుపుతున్నట్లు వివరించారు. హాఫిజ్ అహ్మద్ హిప్జి, కలీం షరీఫ్, హాఫీజ్ ఫరీద్, అబ్దుల్ రాఫె, మహమ్మద్ రఫీ అబ్దుల్ హామీద్ పాల్గొన్నారు.



